ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.08.2025 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. నిజమైన పాత్రికేయులకి సోషల్ మీడియా శకంలో పాత్రికేయ ముసుగులో వున్నవారికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కర్మాగారంలో పని చేసే వారికి అన్ని వసతులు కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
3. ఉపరాష్ట్రపతి పదవికి వచ్చే నెల 9వ తేదీన ఎన్నిక జరగనున్నట్లు భారత ఎన్నికల కమిషన్ ప్రకటించింది.
4. జులై 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు హైదరాబాద్ నగరంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ లో 1247 పిల్లలను నగర పోలీసులు రక్షించారు.

JOURNALISM

ప్రజలు కేంద్ర బిందువుగా పని చేసే జర్నలిజం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిజమైన జర్నలిజంకి సోషల్ మీడియా శకంలో జర్నలిస్ట్ లమన్న ముసుగు వేసుకున్న వారికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో నవ తెలంగాణ దిన పత్రిక దశాబ్ది ఉత్సవంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి... నిరంతరం ప్రజల వెంట ఆ పత్రిక నిలిచి వుందని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామం సమయంలోను, చారిత్రాత్మక సాయుధ రైతాంగ పోరాట సమయంలోను, సామాజిక అవగాహన పెంచడం ద్వారా వార్తా పత్రికలు కీలక పాత్ర పోషించాయని ఆయన గుర్తు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన వార్తా పత్రికలు కేవలం తమ స్వార్ధ ప్రయోజనాలను కాపాడుకోవడమే కానీ, ప్రజలకు సమాచారం అందివ్వడం లేదని ముఖ్యమంత్రి విమర్శించారు. రాజకీయాల్లో మాదిరిగా జర్నలిజంలో కూడా విశ్వసనీయత తగ్గిపోవడం ప్రమాదకరమైన పరిస్థితి దారి తీస్తుందని ఆయన హెచ్చరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్రరెడ్డి, సిపిఎమ్ పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్.ఎల్.ఏ జూలకంటి రంగారెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

THERMAL

పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టి రాష్ట్రంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఒకటో యూనిట్ ను భట్టి విక్రమార్క ఈ ఉదయం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ప్రాజెక్టులో మరిన్ని యూనిట్లను కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 970 కోట్ల రూపాయల వ్యయంతో పవర్ ప్లాంట్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. విద్యుత్ కర్మాగారంలో పని చేసేవారికి అంతర్జాతీయ స్థాయి విద్య, వైద్య సౌకర్యాలు, సంక్షేమ చర్యలు చేపడతారని, ప్రాజెక్టు నిర్మాణంలో సహకరించిన స్థానికులకు కూడా ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు అందిస్తామని చెప్పారు. (సౌండ్ బైట్ భట్టి)

KELESWARAM

కాళేశ్వరంపై ప్రభుత్వం నియమించిన పి.సి.ఘోష్ విచారణ కమిషన్ నివేదికను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు. పి.సి.ఘోష్ నివేదికను అధ్యయనం చేసి, సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం నీటి పారుదల శాఖ, న్యాయశాఖ, జిఏడి విభాగం కార్యదర్శులతో ఏర్పాటు చేసిన కమిటీ ఈరోజు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో తమ నివేదికను సమర్పించింది. ఈనెల 4వ తేదీన రాష్ట్ర మంత్రివర్గానికి నివేదిక సారాంశాన్ని వివరించనున్నారు.

LS-RS-ADJOURN

వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి. రాజ్యసభ ముందు మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తరువాత రేపటికి వాయిదా పడింది. లోక్ సభలో కార్యకలాపాలు స్తంభించిపోవడంతో, సభ ముందు 2 గంటల వరకు, తరువాత రేపటికి వాయిదా పడింది. రాజ్యసభ తొలి వాయిదా తరువాత సమావేశం కాగానే, బీహార్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై చర్చతో సహా, ప్రతిపక్షాలు వివిధ డిమాండ్లు చేయడంతో సభాధ్యక్షుడు ఘన్ శ్యామ్ తివారి ప్రశ్నోత్తరాలు నిర్వహించడానికి ప్రయత్నించి, ప్రతిపక్షం అంతరాయాల కారణంగా, సభను వాయిదా వేశారు. లోక్ సభ కూడా మధ్యాహ్నం 2 గంటల తరువాత సమావేశం కాగా, బీహార్ ఓటర్ల జాబితాపై చర్చ కావాలంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. గోవా శాసనసభ నియోజకవర్గంలో షెడ్యూల్ తెగల ప్రాతినిధ్య సవరణ బిల్లుపైన చర్చ జరగనివ్వాలని, అధ్యక్ష స్థానంలో వున్న కృష్ణ ప్రసాద్ తెన్నేటి పదే పదే చేసిన విజ్ఞప్తిని సభ్యులు పెడ చెవిన పెట్టడంతో సభ రేపటికి వాయిదా పడింది.

BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

VP ELECTION

జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందుకు సంబంధించి గత నెల 22న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం ఈ ఎన్నిక అవసరం అయింది. రాజ్యాంగంలో 324 అధికరణం ప్రకారం, ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ బాధ్యత భారత ఎన్నికల సంఘం వద్ద ఉండగా ఈ ఎన్నికలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల చట్టం, 1952, ఎన్నికల నియమాలు, 1974 ప్రకారం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 9 వ తేదీన 17వ ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు ఈ ఎన్నిక జరుగుతుంది. ఈ నెల 7 వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, 21 లోపుగా నామినేషన్లు సమర్పించవలసి ఉంటుంది.

JANAHITHA

గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతంగా చేసిన కృషి కారణంగా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్.ఎల్.సి మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తాను జరుపుతున్న జనహిత పాద యాత్రలో భాగంగా ఈరోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... అణచివేత పాలనను అంతం చేసి, కాంగ్రెస్ ప్రజా పాలన తీసుకువస్తుందని ప్రజలు విశ్వసించారని చెప్పారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో ముంచి వేసినప్పటికీ, తుక్కుగూడ సమావేశంలో చేసిన వాగ్దానాలను పార్టీ నెరవేరుస్తోందని మహేష్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.ఐ.సిసి ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ - కాంగ్రెస్ పార్టీ ఆర్.ఎస్.ఎస్, బిజెపి అవినీతి భావాజాలం మాదిరిగా కాక, నిశ్వార్థం, ప్రేమతో కూడిన రాజకీయాలను అనుసరిస్తోందని చెప్పారు.

MUSKAAN

జులై 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతలో 1247 మంది పిల్లలను రక్షించారు. వారిలో 1173 మంది బాలురు కాగా, 74 మంది బాలికలున్నారు. హైదరాబాద్ నగర పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఛైల్డ్ లైన్, పిల్లల అక్రమ రవాణా విభాగం, జువెనైల్ బ్యూరో యూనిట్ వివిధ స్వచ్ఛంద సంస్థల సహాయంతో ఈ పిల్లలను కాపాడారు. నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ లో బాల కార్మికులుగాను,

బిక్షాటన, వీధుల్లో అసురక్షితమైన పరిస్థితుల్లో వున్న పిల్లలను గుర్తించి కాపాడారు. 28 ప్రత్యేక బృందాలు 24 గంటల పాటు పని చేశారు. కాపాడినవారిలో 673 మంది తెలంగాణాకు చెందిన వారు కాగా, 560 మంది ఇతర రాష్ట్రాలకు, 14 మంది నేపాల్ కు చెందినవారని మహిళా భద్రతా విభాగం డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పి.లావణ్య నాయక్ జాదవ్ తెలియజేశారు.

RAJ BHAVAN
"తెలంగాణ–ఈశాన్య భారత సాంకేతిక-సాంస్కృతిక మహోత్సవం" కోసం లోగో రూపకల్పన, ట్యాగ్‌లైన్ రచన, పోస్టర్ తయారీకి రాజ్‌భవన్ పోటీ నిర్వహించనుంది. విద్యార్థులు, కళాకారులు, డిజైనర్లు మొదలైన వారి నుండి లోగోలు, ట్యాగ్ లైన్లు, పోస్టర్లకు గాను ఈ పోటీని ఏర్పాటు చేశారు

కిసాన్ సమ్మాన్ నిధి – రాజన్న సిరిసిల్ల (సౌండ్ బైట్)
ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రైతు తోట శంకర్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ..

(సౌండ్ బైట్ – తోట శంకర్)

పిటిసి రాజన్నసిరిసిల్ల

WEATHER : రానున్న 48 గంటల్లో తెలంగాణాలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయి. రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తన రోజువారీ నివేదికలో తెలియజేసింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణాలో బలహీనంగా వున్నాయి. గత 24 గంటల్లో ఒకటి, రెండు చోట్ల వర్షం కురిసింది.

సంపూర్ణత అభియాన్ సమ్మాన్ – ములుగు (సౌండ్ బైట్)
కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమంలో భాగంగా ఆస్పిరేషనల్ బ్లాక్ గా జిల్లాలోని కన్నాయిగూడెం మండలం ఎంపికయ్యి ప్రభుత్వం గుర్తించిన ఆరు ఇండికేటర్లలో ఆశించిన అభివృద్ధి సాధించడంతో విధులు నిర్వహించిన అధికారులకు,అంగన్వాడీ సిబ్బంది,వివో లకు జిల్లా కలెక్టర్

దివాకర టీఎస్ సర్టిఫికెట్, మెమోంటోలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్ర ప్రభుత్వం సూచించిన ఆరు ఇండికేటర్లలో అభివృద్ధి సాధించామన్నారు.

(సౌండ్ బైట్ కలెక్టర్)

పిటిసి ములుగు

OFFICER

తమిళనాడు, కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, లక్షద్వీప్ కేంద్ర పాలిత ప్రాంతాలతో కూడిన దక్షిణ భారత్ సైనిక ప్రాంతానికి కొత్త జనరల్ ఆఫీసర్ కమాండింగ్ గా లెఫ్ట్ నెంట్ జనరల్ వి.శ్రీహరి ఈరోజు బాధ్యతలు చేపట్టారు. కేరళకు చెందిన శ్రీహరి 16 సిక్ లైట్ ఇన్ఫాంటరీ బెటాలియన్ లో తన సైనిక జీవితాన్ని ప్రారంభించి, శౌర్యచక్ర, అతి విశిష్ట సేవ పతకాలు పొందారు.

**JOURNALISM:** Chief Minister Revanth Reddy hailed the role of people-centric journalism, emphasising its importance in safeguarding democracy. He stressed the need for genuine journalists to draw a clear distinction between true journalism and those “wearing the mask of journalists” in the age of social media. Speaking at the 10th anniversary celebrations of a Regional language daily newspaper, held at Sundarayya Vignana Kendram in Bagh Lingampally in Hyderabad today, the Chief Minister lauded the newspaper which consistently stood by the people. Chief Minister recalled that newspapers once played a key role during freedom movement and historic armed peasant struggle by spreading social awareness. He cautioned that some political party-backed newspapers today focus on protecting their own interests rather than informing the public. He warned that the erosion of credibility in journalism, similar to that in politics, could lead to a dangerous situation if left unchecked. The event was attended by Minister Ponguleti Srinivas Reddy, CM’s Advisor Vem Narender Reddy, CPM Polit Bureau Member B V Raghavulu, State Secretary John Wesley, former State Secretary Tammineni Veerabhadram, and former MLA Julakanti Rangareddy, among others. PN 17

**WEATHER:** Light to moderate rain or thundershowers are likely to occur at isolated places over Telangana during the next 48 hours. The Meteorological

Centre said in its daily weather report today that sustained surface winds are likely to prevail at isolated places in all districts of State during the next five days. The southwest monsoon has been weak over Telangana. Rain occurred at one or two places over the state during the last 24 hours, the report added. PN 6

**JANAHITHA:** Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud said the Congress party came to power in the State due to the relentless efforts of party workers over the last decade. Addressing a meeting of Congress leaders in Paragi of the erstwhile Ranga Reddy district as part of the ongoing Janahita Padayatra today, Mahesh Kumar said the people believed that the Congress would "end the rule of oppression and bring people's governance." He said the party was fulfilling the promises made during the Tukku Guda Assembly meeting, despite financial challenges left behind by the previous BRS government. AICC in-charge Meenakshi Natarajan, who participated in the meeting, said the Congress followed a politics of selflessness and love, unlike the "selfish approach of the RSS and the BJP's corrupt ideology." STRINGER/VKB 11

**OFFICER:** Lieutenant General V Sreehari took over as General Officer Commanding Dakshin Bharat, covering Tamil Nadu, Karnataka, Kerala, Andhra Pradesh and Telangana and two UTs of Puducherry and Lakshadweep with effect from today. Hailing from Kerala, Sreehari was commissioned into new raising 16 Sikh Light Infantry Battalion. He held various regimental, instructional, staff and command appointments. He has experience of serving in Northern, Eastern and Southern parts of Country as well as in a UN Mission abroad. The General Officer has been awarded with Shaurya Chakra and Ati Vishisht Seva Medal.PN 8

**LS - RS – ADJOURN:** Both the Houses of Parliament were adjourned for the day following opposition uproar over various issues. The Rajya Sabha was first adjourned till 12 Noon and then finally for the day. While the proceedings of the Lok Sabha was first adjourned till 2 PM before being finally adjourned for the day. When the Rajya Sabha met after the first adjournment at 12 noon, the opposition

members again started sloganeering over various issues including discussion on SIR of electoral roll in Bihar. After that, the Presiding Officer Ghanshyam Tiwari tried to run Question Hour but proceedings were disrupted following opposition uproar. As the pandemonium continued, the Chair adjourned the House for the day. The proceedings in the Lok Sabha was also disrupted due to the opposition uproar over various issues. When the House reassembled after the first adjournment at 2 PM, members of the opposition parties started sloganeering seeking discussion on SIR in Bihar. Krishna Prasad Tenneti who was on the Chair urged the protesting members to allow discussion on the Readjustment of Representation of Scheduled Tribes in Assembly Constituencies of the State of Goa Bill, 2024. As the pendemonium continued the House was adjourned for the day. NSD 16

**VP ELECTION:** The Election Commission of India (ECI) today announced the schedule for the election to the office of the Vice President of India. According to the ECI, the election will be held on 9th September. The election is necessitated following resignation of Jagdeep Dhankhar from the post of Vice-President last month. This will be the 17th Vice Presidential election The notification for the election will be issued on 7th of this month and interested candidates can file their nominations by 21st of this month.NSD 7

**MUSKAAN:** As many as 1,247 children were rescued, including 1,173 boys and 74 girls during month-long Operation Muskaan XI from July 1st. The children were rescued by Hyderabad city police, in coordination with Child Welfare Committee, Labour Department, Department of Women and Child Welfare, Child Line, Anti-Human Trafficking Unit (AHTU), Juvenile Bureau (JB) Unit and various NGOs. This intensive month-long operation was aimed at identifying and rescuing children involved in child labour, begging and those found in vulnerable conditions on streets and other unsafe environments. A total of 28 dedicated divisional teams worked round the clock in safeguarding the rights and dignity of 1,247 children.

Among rescued children, 673 belong to Telangana, while 560 from other States and 14 children from Nepal, according to Deputy Commissioner of Police, Women Safety Wing, Dr. P. Lavanya Naik Jadav. PN 12

**RAJ BHAVAN:** Raj Bhavan invited entries from individuals, students, artists, designers, and the general public for the upcoming creative contest "Telangana–North East India Connect: A Techno-Cultural Festival" . The event will be in two phases from 25th to 27th November, 2025 and from 2nd to 4th December,2025 in Hyderabad. Participants are invited to showcase their creativity and talent by contributing in Logo Design, Tagline Writing, Poster Preparation. The submissions should reflect the spirit of cultural unity, technological innovation, and mutual exchange between Telangana and the Eight North Eastern States of India. Details may be emailed to telangananortheastconnect@gmail.com or website: www.governor.telangana.gov.in. The Last date for submission is 15th August.PN

**THERMAL:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu today dedicated the first 800 MW unit of the Yadadri Thermal Power Station (YTPS) to the Nation. The power plant is located at Veerlapalem in Damaracherla Mandal of Nalgonda district. Marking the occasion, the Deputy Chief Minister also laid the foundation stone for an integrated township at plant site to be developed at a cost of 970 crore rupees. The event was attended by Ministers Uttam Kumar Reddy, Komatireddy Venkat Reddy and Adluri Laxman Kumar along with Council Chairman Gutta Sukhender Reddy. The commissioning of 800 MW unit is expected to significantly boost Telangana's power generation capacity and meet State's growing energy demands. PTC/NLG 9

**ADD THERMAL:** Speaking on the occassion Bhatti Vikramarka said after the present Congress government came to power, clearances were obtained in just two months and two units totalling 1,600 MW were completed. He announced that employees working at remote site would be provided with world-class educational institutions, corporate-level medical facilities, and local welfare measures. Free

education and healthcare will also be extended to local residents who cooperated in the project's construction. He assured that those who gave up land for the project would receive jobs by August 15 and full rehabilitation and resettlement (R&R) benefits. PTC/NLG (SB) 9

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy asks genuine journalists to draw a clear distinction between true journalism and those "wearing the mask of journalists" in the age of social media.
2. Deputy Chief Minister Bhatti Vikramarka Mallu dedicates the first 800 MW unit of the Yadadri Thermal Power Station (YTPS) in Nalgonda district to the Nation.
3. Election Commission of India (ECI) announces schedule for the election to the office of the Vice President. Election to be held on 9th September.
4. As many as 1,247 children rescued, including 1,173 boys and 74 girls during month-long Operation Muskaan XI from July 1st.